


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




శుక్రవారం 14 ఆగష్టు 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3

## బుల్లెట్ రైలు రావాలా- ఉద్యమం ఆగాలా

భానుపురి /సూర్యాపేట టౌన్

జాతీయ రహదారి 65 సమాంతర బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధన కోసం సూర్యాపేట లో విద్యార్థి లోకం కదం తొక్కింది .గురువారం పట్టణంలోని ప్రధాన కూడళ్ళు విద్యార్థులు నిరసనలతో ఉక్కిరి బిక్కిరి అయ్యాయి. ఏ రోడ్డుకు చూసినా వేలాది మంది విద్యార్థులు బుల్లెట్ ట్రైన్ కేటాయింపు లో జరిగిన మోసాన్ని నివసిస్తూ ఉగ్రరూపం దాల్చారు. పట్టణంలోని 60 పిట్ల రోడ్డు, కొత్త బస్టాండ్ ఏరియా, పిఎస్ఆర్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్,గాంధీ బొమ్మ సెంటర్, అన్ని సెంటర్లు కలుపుకొని వాణిజ్య భవన్ సెంటర్ లో వేలాది మంది విద్యార్థులు భారీ నిరసన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి 65 సమాంతరంగా ఫిబ్రవరిలో బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్ మంజూరు చేసి ఒక్కసారిగా అలైన్మెంట్లు మార్చడానికి తీవ్రంగా పరిగణిస్తూ ఆందోళన చేశారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ ఉద్యమం ఢిల్లీ పీఠం కదిలే వరకు వదిలేది లేదంటూ విద్యార్థులు విద్యార్థి సంఘాలు హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్యార్థి సంఘాలు సంయుక్తగా నిర్వహించిన సంయుక్తంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం పట్టణంలో అలజడి సృష్టించింది. సూర్యాపేటకు బుల్లి ట్రైన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు విద్యార్థుల వెంట కదం తొక్కారు. వాణిజ్య భవన్ సెంటర్లో విద్యార్థి సంఘాల నాయకులు సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ విషయంలో జరిగిన మోసాన్ని వివరించారు. జరిగిన అన్యాయాన్ని వర్గాలు గుర్తించి ఉద్యమంలో పాల్గొని వచ్చిన బుల్లెట్ ట్రైన్ తెచ్చు కునే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోఐక్య విద్యార్థి సంఘం నాయకులు పుల్లూరి సింహాద్రి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, భాషపంగు సునీలు, ఎర్ర అఖిల్, బొమ్మగాని వినయ్ ,భారీ అశోక్, పోలోజు మహేష్, అహ్మద్ అలీ, పారాల సాయి, పోలేబోయిన కిరణ్, షేక్ జాంగిర్, వెంకటేష్ నాయక్ ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు




## సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ ప్రత్యేక పూజలు

భానుపురి /సూర్యాపేట కల్చరల్



ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్,ఇటీవల లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మీలా మహదేవ్ గురువారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ వారి ఆహ్వానం మేరకు స్వామివారి ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ఈ హుండిని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ హాస్పిటల్ ఉపాధ్యక్షులు తోట శ్యాం ప్రసాద్, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి , ఆలయ ఈవో లక్ష్మణరావు వెంకటేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పివిసి శర్మ , జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 65 మీదుగా బుల్లెట్ ట్రైన్స్ సౌకర్యం కల్పించాలి

భానుపురి/ ఢిల్లీ



నేషనల్ హైవే 65 మీదుగా బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించి నకిరేకల్ ను ప్రతి పాదన లో చేర్చాలంటూ ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎంపీ లు మల్లు రవి సురేష్ శట్కార్, గడ్డం వంశీ లు గురువారం వినతిపత్రం సమర్పించారు.

## విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ

భానుపురి /సూర్యాపేట టౌన్

విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించేందుకు మున్సిపాలిటీ, మెప్మా మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు అభినం దనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి. నివేదిత లక్ష్మాధి, కమిషనర్ సీహెచ్. హన్మంత రెడ్డిలు అన్నారు. సూర్యాపేటలోని పి.యం శ్రీ జెడ్పి. హెచ్. యస్ పాఠశాలలో మెప్మా మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌ల కుట్టించి పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఎం. నివేదిత లక్ష్మాధి, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంత రెడ్డి లు హాజరయ్యి మెప్మా మహిళా సంఘాల సభ్యులు ప్రత్యేకంగా కుట్టించిన ఒక జత చొప్పున స్కూల్ యూనిఫామ్‌లను మొత్తం 383 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇందులో 250 మంది బాలురు, 133 మంది బాలికలు ఉన్నారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫా మ్‌లను అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పాటు అందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ నివేదిత లక్ష్మాధి, కమిషనర్ హన్మంతరెడ్డి లు విద్యా ర్థులతో మాట్లాడి వారి విద్యా భ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాం క్షించారు. మెప్మా మహిళా సంఘాల సభ్యులు విద్యార్థుల కోసం స్వయంగా యూనిఫామ్‌లు కుట్టించి పంపిణీ చేయ డం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకు న్నారని అభినందించారు. విద్యార్థుల అవసరాలకు అనుగు ణంగా భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్ర మాలను కొనసాగి ంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ జి. పద్మ, పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, మెప్మా అధికారులు టీఎంసీ వసంత్ కుమార్,సిఓ లు రోజా,ఉమా రాణి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగనివ్వం





భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాధితులకు అన్ని వేళలా అండగా ఉంటా మని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూముల సమస్యలు, దాడుల కేసులు, ఉద్యోగాలలో ఎస్సీ ,ఎస్టీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షి ంచారు. వివిధ అంశాలపై సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలకై వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు పక్కాగా వినియోగించాలని, నిధులు దారి మళ్లించవద్దని, ఒకవేళ దారి మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడైనా సబ్ ప్లాన్ నిధులు మిగిలిపోతే తిరిగి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రోడ్లు, ఇతర పనులు చేపట్టాలన్నారు. ఉద్యోగాలు, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు తప్పని సరిగా ఆర్ఓఆర్ అమలు చేయాలని, ఈ విషయంలో అన్యాయం జరిగితే కమిషన్ ఊరుకోదని హెచ్చరి ంచారు.

ఎంపీ నిధులు నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ఎస్ డి ఎఫ్ నిధులను రిజర్వేషన్ ప్రకారం కేటించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీల పై దాడులకు సంబంధించి కోర్టు కేసులు జాప్యం లేకుండా పరిష్కరించాలని , శిక్షల శాతాన్ని పెంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామపం చాయతీ లలో ఎక్కువమంది ఎస్సీ, ఎస్టీలే పనిచేస్తున్నందున పారిశుధ్య కార్మికులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు.

**-నెలకు ఒకసారి 'సివిల్ రైట్స్ డే'**

బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా ప్రతి నెల చివరి వారంలో తప్పనిసరిగా 'సివిల్ రైట్స్ డే' నిర్వహించాలని ఎస్పీకి సూచించారు. ఈ సమావే శాలకు స్థానిక ఎస్సై, తహసీల్దార్లతో పాటు శాఖాప రమైన అధికారులు తప్పక హాజరుకావాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమ స్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**-బాధితులకు ఇళ్లు, ఉపాధి అవకాశాలు**

ఎస్సీ, ఎస్టీ దౌర్జన్యాల నిరోధక చట్టం కింద నమోదు నమోదైన కేసుల్లోని బాధితులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి అవకాశాలను వెంటనే కల్పించాలని అధికారులను కోరారు. 'భూభారతి' ద్వారా ఎస్సీ, ఎస్టీల భూసమస్యలు పరిష్కరించేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**-కలెక్టర్, ఎస్పీల పనితీరుపై ప్రశంసలు**

సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ చేపట్టిన ప్రజెంటేషన్ విధానం బ్రహ్మాండంగా ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ప్రశంసి ంచారు. జిల్లా కలెక్టర్ సమర్థవంతంగా పనిచేస్తు న్నారని, ప్రతి అంశంపై పూర్తి సమాచారంతో ప్రణాళి కలు సిద్ధం చేశారని కొనియాడారు. అదేవిధంగా కేసుల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ నరసింహ వినూత్నంగా ముందడుగు వేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్స్ లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, శంకర్ అదనప కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్ ఎస్సి డిడి లత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**-పిల్లలమర్రిలో రూ.36 లక్షల డబుల్ లైన్ బ్రిడ్జి రోడ్డు ప్రారంభం**

**-రూ.5 లక్షల సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన**



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రిలో రూ.36 లక్షల వ్యయంతో ఓఅండ్ఎం నిధుల ద్వారా నిర్మించిన డబుల్ లైన్ బ్రిడ్జి రోడ్డును ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ గురువారం ప్రారంభించారు. అనంతరం రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలమర్రి అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎడ్ల గంగాభవాని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, 11వ వార్డు అధ్యక్షుడు చందా సైదులు, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ లాల్, దేవాలయ చైర్మన్ కొండ వెంకన్న, నాయకులు చింత సైదులు, చిలుక ఆనంద్, లంజపెల్లి సురేష్, చేరుకుపల్లి సంజీవ, కృష్ణయ్య, మంగపండ్ల మల్లేష్, బట్టు నాగరాజు, సురారపు సైదులు, రాపర్తి శంకర్, పోకల ఉపేందర్, కిట్టు, ముదిరాజ్ సంఘం నాయకులు తుటిపల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెప్టో సంస్థలో ఈరంకి వేణు కుమార్ గౌడ్ కు ప్రథమ బహుమతి





భానుపురి ప్రతినిధి

జెప్టో ట్రాన్స్పోర్ట్ కంపెనీతో కలిసి పనిచేస్తూ బెంగళూరులో మొదటి స్థానంలో నిలిచి మొదటి బహుమతి అందుకున్నారు ఈరంకి వేణు కుమార్ గౌడ్. జెప్టో సంస్థ ట్రాన్స్పోర్ట్ రంగంలో రాణిస్తూ, ఈరంకి వేణు కుమార్ గౌడ్ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తనకంటూ గొప్ప స్థానం సంపాదించుకొని కర్ణాటకలో కూడా ప్రత్యేకంగా నిలిచారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ జెప్టో సంస్థ తొ కలిసి పనిచేయడం ఎంతో సంతోషకరంగా ఉందని మొదటి బహుమతి అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగంలో తమ ఉద్యో గులు సత్తా చాటినందుకు సంతోషకరంగా ఉన్నది అని, వారి కష్ట ఫలితం ఈరోజు తనకు మొదటి స్థానంలో అవార్డు అందుకోవడం గొప్ప శుభ సూచకం అని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## 17వ వార్డ్ చింతలచెరువులో ఘనంగా బోనాల పండుగ





భానుపురి /సూర్యాపేట కల్చరల్..

17వ వార్డు చింతలచెరువులో వార్డ్ కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకి అతీతంగా నాయకులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ..బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. చింతలచెరువులో ప్రతి ఏడాది బోనాల వేడుకలను కులమతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నాయకులు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా కుంచం సురేష్,35 వార్డ్ మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, 19 వార్డు మాజీ కౌన్సిలర్ సుంకరి రమేష్, వార్డు పెద్దలు బాల్తా కుమారస్వామి, సుంకరి సైదులు, కోడిదల రవి, కోడిదల బిక్షం, కోడిదల వీరయ్య,కుంచం రవి,రేగట్టి సైదులు, శివరాత్రి నాగరాజు,శిరంశెట్టి సైదులు, అల్వాల భద్రయ్య, శివరాత్రి శంకర్, కంచి లింగరాజు, సుంకరి లింగయ్య,అయితగాని జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు...

## మహిళా సంఘాలకు మిల్లు ఇచ్చేందుకు సిద్ధం

భానుపురి/సూర్యాపేట రూరల్

సీఎంఆర్ వ్యవహారంలో ప్రభుత్వం రైస్ మిల్లర్లను నేరస్తులుగా చూడటం సరికాదని వజ్రా రైస్ మిల్ నిర్వాహకులు వట్టే జానయ్య యాదవ్ తీవ్రంగా విమర్శించారు. అదే సమయంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులను అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నానని, అవసరమైతే తన వజ్రా రైస్ మిల్లును కూడా మహిళా సంఘాలకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.బుధవారం సూర్యాపేటలోని వజ్రా రైస్ మిల్లు ఆవరణలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.వజ్రా రైస్ మిల్ ప్రారంభమైనప్పటి నుంచి సీఎంఆర్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి ఒక్కసారి కూడా నోటీసు వచ్చే పరిస్థితి రాకుండానే చెల్లింపులు పూర్తి చేశామని జానయ్య స్పష్టం చేశారు. అయినప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లోనైన అధికారులు తమ మిల్లును లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారని ఆరోపించారు. రైస్ మిల్లుల వ్యవహారంలో వర్తించాల్సిన చట్టపరమైన నిబంధనలకు భిన్నంగా అనేక క్రిమినల్ కేసులు నమోదు చేయడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వంతో సీఎంఆర్ ఒప్పందం చేసుకున్న వ్యక్తులపైనే చట్టపరమైన బాధ్యత ఉంటుందని, ఏదైనా ఉల్లంఘన జరిగితే వారిపైనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కానీ తన కుటుంబ సభ్యులను కూడా కేసుల్లో చేర్చారని ఆరోపించారు. కర్ణాటకలో ఎంబీబీఎస్ చదువుతున్న తన చిన్న కుమారుడిని సైతం అరెస్టు చేయడం రాజకీయ కక్ష, కుట్రలో భాగమేనని జానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైస్ మిల్లింగ్ పరిశ్రమను, మిల్లర్లను నేరస్తులుగా చిత్రీకరించే విధానం సరికాదని ఆయన అన్నారు. ఒక క్వింటా ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే వాస్తవంగా ఎంత బియ్యం వస్తుందన్న అంశాన్ని శాస్త్రీయంగా, సాంకేతికంగా పరిశీలించాలని కోరారు. ఒక క్వింటా ధాన్యానికి 67 కిలోల బియ్యం ఇవ్వాలనే నిబంధన కారణంగా మిల్లర్లపై షార్ట్‌ఫాల్ భారం పడుతోందన్నారు. ధాన్యం నాణ్యత, తేమ శాతం, మిల్లింగ్ పరిస్థితులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా మొత్తం బాధ్యతను మిల్లర్లపైనే మోపడం సమంజసం కాదని వాదించారు.ఈ అంశంపై తన వాదన తప్పని ప్రభుత్వం భావిస్తే బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలోనైనా, పౌరసరఫరాల శాఖ మంత్రి ఆధ్వర్యం లోనైనా, సంబంధిత ఉన్నతాధికారులు, నిపుణుల సమక్షం లోనైనా చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ధాన్యాన్ని ప్రత్యక్షంగా మిల్లింగ్ చేసి ఎంత బియ్యం వస్తుందో ప్రజల ముందే నిరూపించేందుకు కూడా సిద్ధమన్నారు.తన మిల్లుపై జరిగిన దాడులు, కుటుంబ సభ్యులపై నమోదు చేసిన కేసులు రాజ్యాంగ, చట్ట నిబంధనలకు విరుద్ధమని జానయ్య ఆరోపించారు. అధికారులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వ్యవహరించారని విమర్శించారు. తాను మాత్రం న్యాయవ్యవస్థపై విశ్వాసంతో హైకోర్టును ఆశ్రయించి బెయిల్. పొందానని తెలిపారు. మిల్లును తిరిగి నిర్వహించుకునేందుకు అవసర మైన అన్ని చట్టబద్ధ అనుమతులు పొందిన తర్వాతే సూర్యాపేటకు వచ్చానని చెప్పారు. రాజకీయ కక్షలతో వ్యాపార సంస్థలు, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకో వడం ప్రజాస్వామ్య సమాజానికి మంచిది కాదు. చట్టవిరుద్ధమైన పోలీసు



పద్ధతులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి అని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు మిల్లులను అప్పగించాలన్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నానని, స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం మంచిదేనని అన్నారు. అవసరమైతే తన వజ్రా రైస్ మిల్లును కూడా మహిళా సంఘాలకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. వజ్రా రైస్ మిల్లు నిర్వహణలో ఎలాంటి అవకతవకలు, మోసాలు జరగలేదని నిరూపిస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారులు తమ వద్ద ఉన్న ఆధారాలతో రావాలి. నేను నా వద్ద ఉన్న రికార్డులు, లెక్కలతో వస్తాను. ఎక్కడైనా, ఎవరి సమక్షం లోనైనా బహిరంగ చర్చకు నేను సిద్ధం. వాస్తవాలు ప్రజల ముందుకు రావాలి అని వట్టే జానయ్య యాదవ్ సవాల్ విసిరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం



భానుపురి /సూర్యాపేట టౌన్

వార్డు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యం శిబిరం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 1వ వార్డులో కౌన్సిలర్ బానోతు సైదులు నాయక్ ఆధ్వర్యంలో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సేవా దృక్పథంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్ సైదులు నాయక్ ను, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.నేత్ర పరీక్షలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పిటిసి చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ తన్వీర్ హుస్సేన్, చిలుముల సునీల్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరేందర్ నాయుడు, గుర్రం ప్రకాష్ రెడ్డి, బూర సైదులు గౌడ్, బానోతు సురేష్, శేఖర్, నవీన్,సతీష్, మనోహర్,సైదులు, జానీపాషా, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## నిర్మాణాత్మక దిశగా రైల్వే సాధన సమితి

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేటకు రైల్వే సాధించాలనే లక్ష్యంతో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సూర్యాపేట రైల్వే సాధన సమితి ఇకపై సంస్థాగతంగా మరింత బలోపేతమై నిర్మాణాత్మక దిశగా ముందుకు సాగాలని నిర్ణయించింది. గురువారం జరిగిన సమితి కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకు న్నారు. ఇప్పటివరకు రైల్వే సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు తదితర రూపాల్లో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామని, ఇక ఉద్యమాన్ని మరింత విస్తృత ప్రజాపునాదిపై నిర్మించాల్సిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయపడింది. “కార్యక్రమాల కంటే ముందు పటిష్టమైన నిర్మాణం అవసరం” అనే అభిప్రాయానికి కార్యవర్గ సభ్యులు వచ్చారు.ఇందులో భాగంగా ప్రజలను నేరుగా కలవడం, ఇంటింటికీ రైల్వే అవసరాన్ని వివరించే సమాచారాన్ని చేరవేయడం, అన్ని వర్గాల ప్రజల మద్దతును సమీకరించడం, విద్యార్థి, యువజన, ఉద్యోగ, కార్మిక, వ్యాపార, కుల, సామాజిక సంఘాలను సంప్రదించడం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని నిర్ణయిం చారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ రైల్వే సాధన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం పెంచాలని సమావేశం తీర్మానించింది.బలమైన సంస్థాగత నిర్మాణం ఏర్పడితేనే దీర్ఘకాలికంగా, ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యమవు తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఇందుకోసం బాధ్యతలను విభజించి, నిరంతరం ప్రజల మధ్య పనిచేసే విధంగా ప్రత్యేక వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా, సామాజిక సంస్థలను ఉద్యమంలో భాగస్వాములను చేస్తూ రైల్వే సాధన డిమాండ్‌ను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. సమావేశానికి సమితి కన్వీనర్ దేగల జనార్ధన్ అధ్యక్షత వహించారు. కో-కన్వీనర్లు రాచూరి ప్రతాప్, డాక్టర్ ఏ. రమేష్ చంద్ర, అక్కెనపల్లి రాము, లింగంపల్లి భద్రయ్య, నల్లపాటి అప్పారావు, సముద్రాల రాంబాబు, పోతురాజు నరసయ్య, మామిడి అంజయ్య, రాచూరి సీతారాములు, మధు (లెక్చరర్) తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ





భానుపురి/హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో, బొబ్బిలి ప్రవీణ్ నేతృత్వంలో శ్రీ మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాశీ జగద్గురు చంద్రశేఖర శివాచార్య, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,, మహానీయుడు, భగవత్ స్వరూపుడైన శ్రీ మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహాన్ని షాద్‌నగర్‌లో ప్రతిష్ఠించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమానికి కాశీ జగద్గురు చంద్రశేఖర శివాచార్య హాజరు కావడం మరింత ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు. విగ్రహా విష్కరణ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. బసవేశ్వరుడు కారణజన్ముడని, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లింగ, మత, కుల వివక్షకు తావులేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనను ఆయన ఆనాడే చాటిచెప్పారని అన్నారు. మానవత్వంతో మెలుగుతూ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలన్న బసవేశ్వరుడి సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఆయన ఆశ యాలను పాటిస్తే సమాజంలో శాంతి, సమా నత్వంనెలకొంటాయని పేర్కొన్నారు.కాశీ జగద్గురు చంద్ర శేఖర శివాచార్య మాట్లాడుతూ,, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అధ్యక్షతన శ్రీ మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహావిష్కరణ జరగడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి భక్తుడిపై కాశీ విశ్వేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. మహాత్మ బసవేశ్వరుడు దేవుడి స్వరూపంగా జన్మించి సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని జగద్గురు కొనియాడారు. ఆయన చూపిన మార్గం కేవలం కర్ణాటక రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా సమాజ అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. స్త్రీ, పురుష భేదం లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానమే అనే బసవేశ్వరుడి సిద్ధాంతాలను ప్రజలు ఆచరించాలని పిలుపునిచ్చారు.ఢిల్లీ నుంచి చిన్నచిన్న గ్రామాల వరకు ప్రముఖ క్షేత్రాలు, ప్రాంతాల్లో బసవే శ్వరుని విగ్రహాలు ఉండాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. షాద్‌నగర్‌లో బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేసిన బొబ్బిలి ప్రవీణ్, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులను అభినం దించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు, పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల్లో పాల్గొన్న నాయకులు





భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు పిల్లలమర్రిలో నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బోనాల పండుగను పురస్కరించుకుని భక్తులకు, వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కోడి నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎడ్ల గంగాభవాని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, 11వ వార్డు అధ్యక్షుడు చందా సైదులు, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ లాల్, దేవాలయ చైర్మన్ కొండ వెంకన్న, నాయకులు చింత సైదులు, చిలుక ఆనంద్, లంజపెల్లి సురేష్, చేరుకుపల్లి సంజీవ, కృష్ణయ్య, మంగపండ్ల మల్లేష్,బట్టు నాగరాజు, సురారపు సైదులు, రాపర్తి శంకర్, పోకల ఉపేందర్, కిట్టు, ముదిరాజ్ సంఘం నాయకులు తుటిపల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సోలిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ నియామకం

**-ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు**

**-సూర్యాపేట మండల మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి సమక్షంలో**

భానుపురి/సూర్యాపేట రూరల్



కాంగ్రెస్ పార్టీ సోలిపేట గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి సలహా ప్రకారం మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి సమక్షంలో ఈ కమిటీని నియమించుకున్నారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని తెలిపారు. పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. అధ్యక్షులుగా-చెరుకు విష్ణు ఉపాధ్యక్షులుగా సంపతి సత్తయ్య ,ప్రధాన కార్యదర్శిగా కందుల కుశలవ రెడ్డి, సహాయ కార్యదర్శిగా పల్స వెంకన్న, కోశాధికారిగా పల్సర్ రమేష్, సూరం సత్యనారాయణరెడ్డి, యూత్ అధ్యక్షులుగా తప్పెట్ల మహేష్ ,ఉపాధ్యక్షులుగా చల్లా సతీష్ రెడ్డిలను ఎన్నుకున్నారు.సభ్యులుగా ఉప్పల వెంకటరెడ్డి, వల్దాసు మహేష్, పోతరాజు వెంకన్న, రాజుల నాగరాజు,బొడ్డు ఎల్లయ్య, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు., తవ్విటి సైదులు, గోగిరెడ్డి వెంకటరెడ్డి, చెరుకు వెంకన్న, ఉప సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్, సూర్యాపేట మండల కోఆర్డినేటర్ బీరవోలు అజిత్ రెడ్డి తలారి శివ, చందా గోపాల్ గంగ అమృతా రెడ్డి సూరం వెంకటరెడ్డి మోహన్ రెడ్డి చంద్రమౌళి గొట్టిపర్తి, పావురాల నాగేశ్వరరావు, మర్యాద మల్లయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రాటతో ఒక పూట పోస్టర్ ఆవిష్కరణ



భానుపురి/మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరి ంచుకుని కవులు, కళాకారులను, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన పాటతో ఒక పూట కార్యక్రమం పోస్టర్ ను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులను కళాపోషకులను ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన పాటతో ఒక పూట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న కళాకారులు కళాపోషకులు విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, కళాకారుడు నకరేకంటి కిరణ్ కుమార్, నకిరేకంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భానుపురి/యాదాద్రి భువనగిరి

భువనగిరి నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ బునాదిగాని కాలువపై చేపట్టిన కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తికావడంతో బీబీనగర్ మండలం మక్త అనంతారం వద్ద బునాదిగాని కాలువ నీటిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం విడుదల చేశారు. బునాదిగాని కాలువపై బాక్స్ కల్వర్టుల నిర్మాణం పూర్తికావడంతో కాలువలో నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగి, నీటిని సాఫీగా తరలించేందుకు మార్గం సుగమమైంది. దీంతో కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి విషయంలో మరింత ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలువల అభివృద్ధి, ఆధునీకరణ, అవసరమైన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. బునాదిగాని కాలువ పరిధిలో నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలిగించే ప్రాంతాలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగానే కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులను పూర్తి చేసి, కాలువ నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాలువ ద్వారా విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు సక్రమంగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి ప్రవాహంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ నియోజకవర్గ అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, కాలువల ద్వారా నీటిని సమర్థవం తంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుం టున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్, సీనియర్ నాయకులు పంజాల రామాంజ నేయులు, గోలి పింగల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్, పిఎసిఎస్ డైరెక్టర్లు, మండల నాయకులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు,, ఈఈ శైలేందర్, డిఈ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక దాడి కేసులో నిందితుడికి 25 ఏళ్ల శిక్ష

**-ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం సంచలన తీర్పు**

**-సోషల్ మీడియా ద్వారా బాలికతో పరిచయం, ఆపై అత్యాచారం**

**-రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన న్యాయస్థానం**

భానుపురి/నల్గొండ :

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నల్లగొండ జిల్లా ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం గురువారం సంచలన తీర్పును ఇచ్చింది. కరీంనగర్ కు చెందిన నిందితుడికి ఏకంగా ఇరవై అయిదేళ్ల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ప్రకటించింది.

**-సోషల్ మీడియా వేదికగా పరిచయం... ఆపై దారుణం**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలో మే 30 2020 వ తేదీన కేసు నమోదు కావడంతో ఈ దారుణం వెలుగుచూసింది. కరీంనగర్ కు చెందిన నిందితుడు మహమ్మద్ జాకీర్ బాబా... సోషల్ మీడియా లో మిర్యాలగూడకు చెందిన మైనర్ బాలికను పరిచయం చేసుకున్నాడు. మాయ మాటలతో సదరు బాలికను కిడ్నాప్ చేసి, తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో బాధిత మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు సెక్షన్ 448, 366(2)(ఐ) ఐపీసీ సెక్షన్ 3 & 4 ఫోక్సో యాక్ట్ 2012 కింద కేసు నమోదు చేశారు.

**-విచారణలో బలమైన వాదనలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్**

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో భాగంగా కొనసాగిన విచారణలో ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ వేముల రంజిత్ కుమార్ బలమైన ఆధారాలు సేకరించి, కోర్టు ముందు బలమైన వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించిన గౌరవ ఫోక్సో న్యాయస్థానం న్యాయమూర్తి విశ్వనాథ్ కులకర్ణి దిలీప్ రావు తీర్పుని చ్చారు. సెక్షన్ 366(2)(i) కిడ్నాప్ కింద ఐదేళ్లు, సెక్షన్ 3 & 4 ఫోక్సో యాక్ట్ కింద 20 సంవత్సరాల శిక్ష... మొత్తంగా 25 ఏళ్ల కారాగార శిక్షను ఖరారు చేసింద్రు.



**-మైనర్ బాలికకు 5 లక్షల పరిహారం**

అమాయక బాధిత మైనర్ బాలికకు రూ. 5 లక్షల పరిహారాన్ని అందజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసును శాస్త్రీయ దృక్కోణంలో విచారించి ఆధారాలు సేకరించడంలో అప్పటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సీడీవో బి. అఖిల్, భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన తదితర అధికారులు కీలక పాత్ర పోషించారు. అత్యాచార నిందితునికి శిక్ష పడటంలో కృషిచేసిన అధికారులను పలువురు అభినందించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత



భానుపురి/నల్గొండ

ఉపాధ్యాయుల సంఘాలు పోరాట కమిటీ యూ ఎస్ పి సి మాడుగులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దశల వారి భాగంగా మాడుగులపల్లి తహసిల్దార్ సరోజిని పావని కి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకులు శ్యామ్ కుమార్ మండలంలో పిఆర్సిని వెంటనే ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న ఆరు విడితల డిఏ లను విడుదల చేయాలని 2023 ఉపాధ్యాయులకు ఓపిఎస్ ను పునరుద్ధరించాలని పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రెండో దశ అయితే నాకు చాలా బాధనిపించింది పోరాట కార్యక్రమం ఆగస్టు 19న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా ఆగస్టు 29న హైదరాబాదులో వేలాది ఉపాధ్యాయులతో పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అందే సైదయ్య, కోశాధికారి యాదయ్య, మరియు మండల తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.